# ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

## ప్రాంతీయ వార్తా విభాగం

## జాతీయ వార్తలు

**తేదీ: 02.10.2023** **సమయం: 0705 గంటలు**

## ముఖ్యాంశాలు

**1.సంక్షేమ పథకాల పేరుతో రైతులను తెలంగాణలో బీఆర్ ఎస్ ప్రభుత్వం మోసం చేస్తోందని ప్రధానమంత్రి నరేంద్రమోదీ విమర్శించారు.**

**2. ఈరోజు గాంధీ జయంతి సందర్భంగా రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతి దేశ ప్రజలకు శుభాకాంక్షలు తెలియచేశారు.**

**3. Gst స్థూల వసూళ్లలో ఈ సెప్టెంబర్ మాసంలో గత ఏడాదితో పోలిస్తే 10 శాతం వృద్ధి నమోదైంది.**

**4.చైనాలోని Hangzhouలో జరుగుతున్న 19 వ ఆసియా క్రీడలలో భారత్ ఇంతవరకు పదమూడు బంగారు పతకాలతో సహా మొత్తం 53 పతకాలు సాధించింది.**

Pm: తెలంగాణ లో సమ్మక్క సారక్క ట్రైబల్ యూనివర్సిటీ , పసుపు బోర్డ్ ఏర్పాటు చేయబోతున్నట్లు ప్రధానమంత్రి నరేంద్ర మోడి ప్రకటించారు, అలాగే హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ ని Institute of Eminence ga మారుస్తాన్నట్లు ప్రకటించారు. తెలంగాణాలో నిన్న పర్యటించిన ప్రధానమంత్రి మహబూబ్నగర్ లో నిన్న పలు అభివృద్ధి కార్యక్రమాలకు ప్రారంబోత్సవాలు శంకుస్థాపనాలు చేస్తూ .. పసుపు బోర్డు ఏర్పాటు వల్ల పసుపు రైతులకు అన్ని రకాల సహాయం లభిస్తుందని అన్నారు. అలాగే ట్రైబల్ విశ్వ విద్యాలయము ఏర్పాటు కు 900 కోట్ల రూపయలు అందించనున్నట్లు ప్రకటించారు. మౌలిక వసతుల అభివృద్ధి ద్వారా ఆర్థిక కార్యకలాపాలు పెరిగి ఉపాది అవకాశాలు లభిస్తాయని వీటితో పాటు ప్రజల జీవన ప్రమాణాలు మెరుగవుతాయని ప్రధాన మంత్రి అన్నారు.food processing mega park గురించి ప్రస్తావిస్తూ ప్రధాన మంత్రి దీని ద్వారా వరంగల్, ఖమ్మం, మహబూబ్ నగర్ జిల్లాల ప్రజలకు మేలు జరుగుతుందని అన్నారు. 13 వేల 500 కోట్ల రూపాయల విలువైన ప్రొజెక్టులకు ప్రధానమంత్రి జాతికి అంకితం చేశారు. మునీరాబాద్ –మహబూబ్ నగర్ సెక్షన్ లోని జక్ లేర్ – కృషన మధ్య నిర్మించిన రైల్వే ట్రాక్ ను జాతికి అంకితం చేశారు. సంక్షేమ పథకాల పేరుతో రైతులను బీఆర్ ఎస్ ప్రభుత్వం మోసం చేస్తోందని ప్రధానమంత్రి నరేంద్రమోదీ విమర్శించారు. మహబూబ్ నగర్ లో జరిగిన పాలమూరు ప్రజాగర్జనలో ఆరోపించారు. తమ స్వ ప్రయోజనాల కోసం రైతుల పథకాలను దుర్వినియోగ పరుస్తుందని విమర్శించారు. ఇది రాష్ట్రంలోని రైతులకు కాకుండా దేశంలోని రైతులందరికీ మేలు జరుగుతుందని అన్నారు. సమక్క, సారలమ్మ గిరిజన విశ్వవిద్యాలయంతో గిరిజన

ప్రయోజనాలు కాపాడబడతాయని చెప్పారు. ప్రజలకు తనపై నమ్మకం ఉందని, తెలంగాణలోని ప్రజలు మార్పును కోరుతున్నారని అన్నారు.

--ఎన్.ఎస్.డి

**BJP CEC:** భారతీయ జనతా పార్టీ కేంద్ర ఎన్నికల కమిటీ న్యూఢిల్లీలో పార్టీ కేంద్ర కార్యాలయంలో సమావేశం జరిపింది. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కేంద్ర హోం మంత్రి అమిత షా రక్షణ మంత్రి రాజ్ నాథ్ సింగ్ ఈ సమావేశానికి హాజరయ్యారు త్వరలో ఛత్తీస్గఢ్ రాజస్థాన్లో జరగనున్న శాసనసభ ఎన్నికలకు పార్టీ అభ్యర్థుల ఎంపిక పైన ఎన్నికల కమిటీ ప్రధానంగా చర్చలు జరిపింది. కేంద్ర మంత్రులు అర్జున్ రామ్ మేఘ్ వాల్, గజేంద్ర సింగ్ shekhavat, ప్రహ్లాద్ జోషి ఇతర పార్టీ సీనియర్ నాయకులు కూడా ఈ సమావేశానికి హాజరయ్యారు.

--ఎన్.ఎస్.డి

GANDHI JAYANTI: మహాత్మా గాంధీ 154వ జయంతి సందర్భంగా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము దేశ ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేశారు మహాత్మా గాంధీ ఉద్బోధించిన సత్యం అహింస అనే సూత్రాలు ప్రపంచానికి కొత్త మార్గం చూపాయని తన జీవితమంతా ఆయన అహింసకు అంకితం చేయడమే కాకుండా పరిశుభ్రత మహిళా సాధికారత స్వావలంబన రైతు హక్కుల కోసం కూడా ఆయన పోరాడారని రాష్ట్రపతి తన సందేశంలో పేర్కొన్నారు సామాజిక వివక్ష నిరక్షరాస్యతపై కూడా బాపూజీ పోరాటం కొనసాగిందని స్వాతంత్ర సమరంలో పాల్గొనేందుకు ప్రతి ఒక్కరికి ఆయన స్ఫూర్తినివ్వడమే కాకుండా చరిత్ర గతిని మార్చి మనకు స్వాతంత్రం తీసుకు వచ్చిన ఒక బృహత్ ఉద్యమానికి నేతృత్వం వహించారని ఆమె తన సందేశంలో పేర్కొన్నారు. ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్ఖడ్ తన శుభాకాంక్షలు తెలియజేస్తూ వలస పాలనపై భారత్ జరిపిన పోరాటంలో సత్యం అహింస అనే మార్గదర్శక సూత్రాలుగా నిలిచాయని అన్నారు స్వేచ్ఛ సమానత్వం కోసం బాపు జరిపిన అవిశ్రాంతమైన పోరాటం భారత్ కీ కాక భౌగోళిక సమాజానికి కూడా ఒక దిక్సూచి లాగా పనిచేస్తుందని ఆయన చెప్పారు మహాత్మా గాంధీ అడుగుజాడల్లో నడిచి ప్రజలు స్వావలంబన సార్వజనిక సౌభ్రాతృత్వం దేశ ప్రగతి కోసం కృషి చేయాలని ఆయన చెప్పారు.

--ఎన్.ఎస్.డి

**VAISHNAW – SWACHHATA:**

-నిన్న జరిగిన స్వచ్ఛతా కార్యక్రమం లో భాగంగా రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ హర్యానాలోని గుడగావ్ రైల్వేస్టేషన్లో నిన్న శ్రమదానం చేశారు స్టేషన్ ఆవరణలో రైల్వే పట్టాల పరిశుభ్రత కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. గుడ్ గావ్ రైల్వే స్టేషన్ లో రైలు పట్టాల పరిశుభ్రత కార్యక్రమంలో పాల్గొన్న అశ్విని వైష్ణవ్ వందే భారత్ ఎక్స్ప్రెస్ రైల్లో 14 నిమిషాలు మిరాకిల్ క్లీనింగ్ కార్యక్రమాన్ని ప్రారంభించారు అని చెప్పారు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఎప్పటికప్పుడు కొత్త పద్ధతులను కనుగొని ప్రజలకు అందించే సేవలను మెరుగుపరచడం పైన దృష్టి సారించి ప్రతి ఒక్కరికి స్ఫూర్తినిస్తారని అశ్విని వైష్ణవ ఈ సందర్భంగా అన్నారు.

--ఎన్.ఎస్.డి

**IMD – RAINFALL:**

-బీహార్ జార్ఖండ్ ఒడిశా చత్తీస్గఢ్ రాష్ట్రాల్లో ఈరోజు భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయని భారత వాతావరణ శాఖ హెచ్చరించింది. అస్సాం మేఘాలయ నాగాలాండ్ మణిపూర్ మిజోరం త్రిపుర అరుణాచల్ ప్రదేశ్ లో కూడా రానున్న మూడు రోజుల్లో భారీ వర్షాలు కురుస్తాయి కేరళలో ఈరోజు భారీ వర్షం కురవన్నట్లు కూడా వాతావరణ కార్యాలయం తెలియజేస్తుంది.

--ఎన్.ఎస్.డి

**JITENDRA SINGH - SCIENCE/LANG:**

- శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానాలను భారతీయ భాషలతో అనుసంధానం చేయవలసిన అవసరం ఉందని కేంద్ర మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్ అన్నారు న్యూఢిల్లీలో నిన్న టెక్నాలజీ భారతీయ భాష సదస్సులో మాట్లాడుతూ ఆయన ఇంగ్లీష్ భాష మాట్లాడే లేనివారు అనేకసార్లు విద్యారంగంలో భాషాపరమైన ఆటంకాలను ఎదుర్కొంటారని అన్నారు బ్రిటిష్ కాలంలో అమల్లోకి పెట్టిన విద్యా విధానం ఇంగ్లీష్ భాషని విజయానికి సోపానంగా ప్రచారంలో పెట్టిందని ఆయన అన్నారు స్థానిక భాషల గురించి కేవలం ప్రచారం చేపట్టి సూక్తులు చెప్పడం కాదని ఆ భాష అభివృద్ధికి అవసరమైన ప్రోత్సాహకాలను కూడా అమలు చేయాలని డాక్టర్ జితేంద్ర సింగ్ అన్నారు. విద్యార్థులు ప్రత్యామ్నాయాలు లేని పరిస్థితులు బంధీలుగా ఉండిపోయారని విధానంలో మార్పు వల్ల వారికి మెరుగైన వృత్తి జీవితం లభిస్తుందని మంత్రి చెప్పారు.

--ఎన్.ఎస్.,డి

Gst:

-సెప్టెంబర్ నెలలో గ్రాస్  జి ఎస్ టి వసూళ్లు ఒక లక్ష 62 వేల 712 కోట్ల రూపాయలు ఉన్నాయి. ఇందులో సి జి ఎస్ టి 29 వేల 818 కోట్ల రూపాయలు , ఎస్ జి ఎస్ టి 37 వేల 657 కోట్ల రు పాయలు ఐ జి ఎస్ టి 83 వేల  623 కోట్ల రూపాయలు , సెస్ 11 వేల 613 కోట్లు వసూలు ,కాగా ఐ జి ఎస్ టి నుండి 33 వెయిల 736 కోట్ల రూపాయలను CGST కి 27 వేల 578 కోట్ల రూపాయలను SGST కి  ప్రభుత్వము కేటాయించినది. సెప్టెంబర్ లో కేంద్రానికి   63 వేల 555 కోట్ల రూపాయలు  రాష్ట్రాలకు 65 వెయిల 235 కోట్ల రూపాయలు లభించాయి . గత ఏడాది తో పోలిస్తే ఈ సంవత్సరం సెప్టెంబర్ లో జిఎస్టి వృద్ధి 10 శాతము నమోదైంది .

--ఎన్.ఎస్.డి

crpf: కేంద్ర రిజర్వ్ పోలీస్ సి ఆర్ పి ఎఫ్ కి చెందిన మహిళ బృందం త్వరలో దేశంలో ఒక బైక్ యాత్ర నిర్వహించనుంది సి ఆర్ పి ఎఫ్ మహిళా శిశు అభివృద్ధి మంత్రిత్వ శాఖ తో కలిసి నిర్వహించే యాత్రలో 150 మంది మహిళ సి ఆర్ పి ఎఫ్ అధికారులు మూడు జట్లుగా పాల్గొన్నారు శ్రీనగర్ షిల్లాంగ్ కన్యాకుమారి మూడు ప్రదేశాల నుంచి రేపు ఒకేసారి తన యాత్రను ప్రారంభిస్తుందని మంత్రిత్వ శాఖ తెలియజేస్తుంది గుజరాత్ లోని కేవాడీయాలో స్టాచు ఆఫ్ యూనిటీ వద్ద ఈ మూడు యాత్రలు ముగుస్తాయి అక్టోబర్ 31వ తేదీన ఘనంగా జరిగే కార్యక్రమం యాత్రను ముగించుకొని 150 మంది సిఆర్పిఎఫ్ మహిళ అధికారులు అక్కడ జరిగే కార్యక్రమంలో పాల్గొంటారు దేశంలో మహిళ శక్తిని ప్రస్ఫుటంగా ఎత్తి చూపేందుకు ఉద్దేశించిన ఈ ర్యాలీ 15 రాష్ట్రాలు రెండు కేంద్రపాలిత ప్రాంతాల్లో సుమారు పదివేల కిలోమీటర్ల దూరం ప్రయాణిస్తుంది.

--ఎన్.ఎస్.డి

**MANIPUR MURDER CASE:**

-మణిపూర్ లో ఇద్దరు విద్యార్థుల దారుణ హత్యకు సంబంధించి ఇంతవరకు నలుగురు వ్యక్తులను అరెస్టు చేసినట్లు ముఖ్యమంత్రి ప్రకటించారు ఈ ఏడాది జులై నుంచి కనిపించకుండా పోయిన ఇద్దరు విద్యార్థుల హత్యకి సంబంధించిన ఫోటోగ్రఫీ సోషల్ మీడియా వేదికలపై బయటకు వచ్చిన అనంతరం ముఖ్యమంత్రి ఈ ప్రకటన చేశారు సిబిఐకి చెందిన ఒక ప్రత్యేక బృందం ఈ నలుగురు వ్యక్తులను అరెస్ట్ చేసిందని మరింత దర్యాప్తు కోసం బృందం మణిపూర్లో పర్యటిస్తుందని చెప్పారు.

--ఎన్.ఎస్.డి

**ASIAN GAMES UPDATE:**

-చైనా లోని హ్యాంగ్ జో లో జరుగుతున్న 19వ ఆసియా క్రీడల్లో నిన్న ఎనిమిదవ రోజున పోటీలు ముగిసిన సమయానికి భారత్ మొత్తం 53 పతకాలు గెలుచుకుని నాలుగవ స్థానంలో నిలిచింది వాటిల్లో 13 బంగారు 21 వెండి 19 కాంస్య పతకాలు ఉన్నాయి నిన్న ఒక్కరోజు పోటీల్లోనే భారత్ 15 పతకాలు గెలుచుకుంది. బ్యాడ్మింటన్ లో మహిళల పురుషుల జట్టు చైనా చేతిలో ఓడిపోవడంతో వెండి పతకం గెలుచుకున్నారు. బ్యాడ్మింటన్ గోల్డ్ మెడల్ కోసం జరిగిన మ్యాచ్లో సాత్విక్ సాయిరాజ్ రంకి రెడ్డి, చిరాగ్ శెట్టి భారత్ రెండు సున్నా ఆధిక్యం ఇవ్వగా ప్రపంచ నెంబర్ వన్ కిదాంబి శ్రీకాంత్ ఓడిపోయారు. డబుల్ విభాగంలో **Dhruv Kapila / Sai Pratheek** కూడా ఓడిపోవడంతో భారత జట్టు వెండి పతకం మాత్రం గెలుచుకున్నది. మహిళల 10 లీటర్ల hurdle రేస్ లో జ్యోతి ఎర్రజి వివాదాస్పదమైన మ్యాచ్ తర్వాత వెండి పతకం తెలుసుకున్నారు.. లాంగ్ జంప్ లో **Sreeshankar Murali** వెండి పతకం గెలుచుకున్నారు. చైనాకి చెందిన ప్రత్యర్థి చేతిలో స్వల్పంగా 0.3 మీటర్ల తేడాతో ఆయన ఓడిపోయారు. డిస్కస్ త్రోలో సీమ పునియా మహిళల 800 మీటర్ల **Nandini Agasara** కాంస్య పతకాలు గెలుచుకున్నారు మహిళల 1500 మీటర్ల రేసులో హర్ మిలన్ bains పతకం గెలుచుకోగా పురుషుల 1500 మీటర్లలో కూడా భారత్ వెండి కాంస్య పతకాలు గెలుచుకుంది ట్రాక్ ఫీల్డ్ అథ్లెటిక్స్ పోటీల్లో మొదటి బంగారు పతాకాన్ని భారత్ నిన్న సాధించింది పురుషుల 3000 మీటర్ల steeple chase విభాగంలో అవినాష్ ముకుంద సబలే బంగారు పతకం గెలుచుకోవడమే కాకుండా కొత్త ప్రపంచ రికార్డు కూడా స్థాపించారు. షూటింగ్ లో ఇంతవరకు భారత్ రికార్డు స్థాయిలో 22 పతకాలు సాధించి ఆసియా క్రీడల్లో తొలిసారిగా అత్యధిక సంఖ్యలో పతకాలను గెలుచుకుంది.

--ఎన్.ఎస్.డి